యువకుడి ఆత్మహత్య

బెల్లంపల్లి, మార్చి 27 : జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం హన్మాన్‌బస్తీలో జరిగింది. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం..హన్మాన్ బస్తీకి చెందిన మంతెన శివకుమార్(30) హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 2016లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహమైన ఆరునెలల తర్వాత అతన్ని వదిలి వేరొకరితో వివాహం జరిగింది. నాలుగు ఏండ్ల కిందట రోడ్డు ప్రమాదంలో అతని ఎడమ కాలు విరిగిపోయింది. కాలి నొప్పితో డ్రైవర్ ఉద్యోగం సరిగా చేయలేక ఆర్థికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లోని వరండాలో సీలింగ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి మంతెన రామక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో వెల్లడించారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ..

బెల్లంపల్లి, మార్చి 27 : వంద పడకల దవాఖాన సమీప రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ కే.సురేష్‌గౌడ్ తెలిపారు. సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసుగల పురుషుడు సిర్పూర్ టౌన్ నుంచి భద్రాచలం వైపు వెళ్లే సింగరేణి ప్యాసింజర్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. గుండు చేయించుకుని ఉన్నాడని, పసుపు రంగు టీ షర్ట్, పచ్చ రంగు షార్ట్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. బెల్లంపల్లి దవాఖానలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు జీఆర్‌పీ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దండేపల్లి, మార్చి27: దండేపల్లి మండలంలోని కొండాపూర్, కాసిపేట, వెల్గనూర్, ద్వారక గ్రామాల్లో అక్రమంగా గోదావరి నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను గురువారం పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తహసినొద్దీన్ తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

నాటుసారా పట్టివేత

చెన్నూర్ రూరల్, మార్చి 27 : చెన్నూర్ మండలంలోని పొక్కూరు గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి నాటుసారా స్థావరాలపై సీఐ దేవేందర్‌రావు, ఎస్‌ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. 500 లీటర్ల బెల్లంపానకంతో పాటు 6లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.

నకిలీ విత్తనాలపై అవగాహన

తాండూర్, మార్చి 27: మండలంలోని చంద్రపల్లి గ్రామంలో గురువారం నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు తాండూర్ ఎస్‌ఐ డీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలు అమ్మినా, కొన్నా నేరమని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
VEHICLE FOR SALE
★On Where Conditions vehicles for Sale
AL 3718 BS IV - 2019 - TS19T7979 AL 3718
BS III - 2015 - TS02UB0767 IndusInd Bank ltd
Mancherial Branch Contact.no. 7338879680
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా ఆల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవం

బహుమతులు అందిస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ. నరేందర్‌రెడ్డి

నస్పూర్, మార్చి 27 : మంచిర్యాల జిల్లాలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో గురువారం ఎస్టీమ్ పేరుతో ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాల, ఆల్ఫోర్స్ స్మార్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ. నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తమ పాఠశాలలో క్రమ శిక్షణతో ఉత్తమ విద్యాబోధనను అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు సైతం పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులతో కలిసి వెలికి తీయడానికి ప్రయత్నించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఏఐ ల్యాబ్‌లు ప్రారంభం

దండేపల్లి, మార్చి 27: దండేపల్లి మండలంలోని గుడిరేవు ప్రాథమిక పాఠశాలతో పాటు వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఆధారిత విద్యా బోధన కోసం ప్రయోగశాలను మండల విద్యాధికారి చిన్నయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు విజయలక్ష్మి, చిన్న నర్సయ్య, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు బొలిశెట్టి బుచ్చన్న, శ్రీనివాస్, సునిత, సీఆర్పీ రాజ్‌మహ్మద్, సురేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జన్నారం, మార్చి 27 : మండలంలోని పొనకల్ బాలికల ఉన్నత పాఠశాల,పొనకల్-జన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇందన్‌పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తపేట బీ పాఠశాలలో ఏఐ ల్యాబ్‌లను ప్రారంభించినట్లు ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బీ రాజేందర్, పద్మజ, ఎస్ విజయకుమారి, సుధాకర్, మణి కంఠశర్మ, టీ విజయకుమారి, జయమణి, ఉపాధ్యాయులున్నారు.

కన్నెపల్లి, మార్చి 27 : మండలంలోని జన్కాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ఎంఈవో రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు భూమాచారి, రాజేశ్వరి, రమేశ్, సీఆర్పీ స్వామి పాల్గొన్నారు.

టీజీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బ్యాంకును ప్రారంభిస్తున్న టీజీబీ చైర్మన్ శోభ

కాసిపేట, మార్చి 27 : తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై. శోభ అనారు. గురువారం కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌ను చైర్మన్ శోభ పలువురు అధికారులతో కలిసి ప్రారంభించారు. బ్యాంక్ మేనేజర్ ముత్తె సాయి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ శోభ మాట్లాడుతూ కొండాపూర్ యాపలో 931 బ్యాంక్ బ్రాంచ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ మురళి మనోహర్, సీఎంబీ రవి కిశోర్ రెడ్డి, ఎస్‌ఎంవో రఘు వీర శర్మ, ఆర్‌బీవో పర్సనల్ నవీన్ కుమార్, యాపల్ చీఫ్ మేనేజర్ శివ కుమార్, బెల్లంపల్లి చీఫ్ మేనేజర్ ప్రశాంత్ బాల చంద్ర, ముత్యంపల్లి మేనేజర్ ఆర్‌జెడ్‌ఏ అన్సారీ, ఏఎంహెచ్ హబ్ మేనేజర్ సాధన, కొండాపూర్ యాప నూతన బ్రాంచ్ మేనేజర్ ముత్తె సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.

భీమారం, మార్చి 27 : భీమారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను గురువారం బ్యాంక్ చైర్మన్ వై. శోభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ మొరళి మోహన్‌రావు, బ్రాంచ్ మేనేజర్ సతీశ్, క్యాషియర్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ, పోలీసు అధికారులు గ్రామాల పర్యటన

జైపూర్, మార్చి 27: రెవెన్యూ, పోలీసు అధికారులు గ్రామాల బాట పట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి సోమవారం రెవెన్యూ పోలీసు, పంచాయతీరాజ్ అధికారులు తహసీల్ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తుండగా ప్రతి సోమవారం స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు గ్రామాల బాట పడుతున్నారు. గురువారం తహసీల్దార్ వనజారెడ్డి, ఎస్‌ఐ శ్రీధర్ నర్సింగాపూర్ గ్రామంలో వచ్చిన వివిధ భూసమస్యలపై విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారులను పిలిపించి సమస్యలను పరిష్కరించారు, మరికొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్ నోటీస్‌లో ఉంచి పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. భూమి లేకున్నా పట్టాలు కలిగి ఉన్న వారు వారి పాస్‌బుక్‌లను వెంటనే తహసీల్ కార్యాలయంలో సరెండర్ చేయలేదంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వాచకం ద్వారా అక్షరాలు నేర్పించాలి

కాసిపేట, మార్చి 27 : చదువురాని అమ్మా నాన్నలు, బంధువులకు వాచకం ద్వారా అక్షరాలను నేర్పించాలని జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం కాసిపేట మండలంలోని ధర్మారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్ ఆధ్వర్యంలో అమ్మా నాన్నకు చదువు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చదువు నేర్పించే విద్యా వాచకాన్ని విద్యార్థులకు అందించారు. చదువురాని వయోజనులతో పాటు, అమ్మ నాన్నలు, ఇతర బంధువులకు వాచకం ద్వారా చదువు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీ కే జనార్దన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన తోళ్ల పరిశ్రమ స్థలం

మందమర్రి, మార్చి 27: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాణహిత కాలనీ సమీపంలో గతంలో తోళ్ల పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వ కేటాయించిన స్థలం వివాదస్పదంగా మారింది. సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ తోళ్ల పరిశ్రమకు కేటాయించిన స్థలంలో కొంత భాగాన్ని చదును చేసి పనులు చేపట్టారు. ప్రహరీ నిర్మాణాన్ని పట్టణానికి చెందిన పలు ప్రజా సంఘాల నాయకులు అడ్డుకుని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జీ.దేవేందర్‌కు ఫిర్యాదు చేశారు. జీఎం ఆదేశాల మేరకు గురువారం ఏరియా ఎస్టేట్ అధికారి నవనీత సిబ్బందితో వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ప్రభుత్వం తోళ్ల పరిశ్రమ నిర్మాణానికి 25 ఎకరాలను కేటాయించిందని అందులో సుమారు ఆరు ఎకరాలను సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ సంస్థ చదును చేసి అందులో సోలార్ ప్లేట్లను అమర్చిందని తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజా సంఘాల నాయకులకు ఎస్టేట్ అధికారి నవనీత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోళ్ల పరిశ్రమ సంఘం అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్, సదాసేవ స్వచ్ఛంద సంఘం అధ్యక్షుడు సంగి సంతోశ్, అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు తుంగపిండి రాజేశ్, రాము, శ్రీనివాస్, మాదిగ హక్కుల దండోరా నాయకులు సుద్దాల జనార్దన్, బచ్చలి భీమయ్య, కొలుగూరి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బోరుబావి ఏర్పాటుపై వివాదం

కోటపల్లి, మార్చి 26 : కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుబావి స్థానిక అధికార పార్టీ నాయకుల ఒత్తిడి కారణంగా జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయడం తీవ్ర వివాదానికి దారి తీసింది. సిర్సా గ్రామంలోని కొత్తగూడెం ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి తీర్చేందుకు బోరుబావి ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జనావాసాల్లో కాకుండా ఒకరిద్దరి కోసం అవసరం లేని చోట బోరుబావిని ఏర్పాటు చేయడం ఏమిటని కాలనీ వాసులు ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకొని ఎంపీడీవో లక్ష్మయ్య ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. బోరుబావి ఏర్పాటుకు స్థలాన్ని ఎవరూ ఇవ్వలేదని, స్థలాన్ని ఇచ్చిన చోట బోరుబావిని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

బిల్లులు అడిగితే అరెస్టులా ?

- ముందస్తు అరెస్ట్‌లపై మాజీ సర్పంచ్‌ల ఆగ్రహం

జన్నారం పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

బెజ్జూర్ : అరెస్టయిన మాజీ సర్పంచులతో పోలీసులు

జన్నారం, మార్చి 27 : గ్రామపంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను కాంగ్రెస్ సర్కారు ముందస్తుగా అరెస్ట్ చేయించడం అన్యాయమని తీరుపై మాజీ సర్పంచ్‌లు మండిపడ్డారు. జన్నారం మండలంలో తిమ్మాపూర్, రాంపూర్, హాస్టల్‌తండాకు చెందిన మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, రవి, సంతోష్‌ను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి పనులు చేయించామని, బిల్లులు అడిగితే అరెస్టులు చేయించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా బిల్లులు చెల్లించలేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, మార్చి 27 : పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి నీల్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం వెంటనే బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచ్‌లు నినాదాలు చేశారు. అరెస్టయిన వారిలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుబిడె మధుకర్, మోర్ల పద్మ మొండి, బెడ్డల రాజలింగు ఉన్నారు.

బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, మార్చి 27 : అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మండలంలోని ముగ్గురు మాజీ సర్పంచులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అంబాగట్, సుస్మీర్, పెద్ద సిద్ధాపూర్ మాజీ సర్పంచ్‌లు తలండి తిరుపతి, తొర్రెం శంకర్, పొర్తెటి రవికుమార్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

అంగవైకల్యాన్ని ధైర్యంగా అధిగమించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

ఉపకరణాలు అందిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, మార్చి 27 : దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని, అన్ని రంగాల్లో రాణించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ, ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, ఆలింకో సంస్థ ప్రతినిధులు రంజిత్‌రెడ్డి, రిషి గుప్తాలతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టీఫెన్ హాకిన్ పూర్తి అంగ వైకల్యం కలిగి కదలలేని స్థితిలో మనోధైర్యంతో ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదిగాడని గుర్తు చేశారు. వినికిడి పరికరాల్లో ఏమైనా సమస్య తలెత్తితే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు తాగు నీరు, భోజనం, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంభనకు కృషి

మహిళల ఆర్థిక స్వావలంభన దిశగా ఇందిరా మహిళ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా సూక్ష్మ పరిశ్రమల కింద 5684 యూనిట్లు ప్రతిపాదించగా 90 శాతం గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. అనంతరం స్త్రీనిధి పథకంలో మందమర్రి టౌన్ లెవల్ ఫెడరేషన్ సంస్థ రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచినందుకు సంస్థ సభ్యులకు అవార్డు అందజేశారు.

సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్

నస్పూర్/ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 27 : సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్ అన్నారు. గురువారం హైద్రాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్,అదనపు కలెక్టర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వరిధాన్యం కొనుగోలు చేయాలని ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన గన్నీ సంచులను అందించాలన్నారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణిస్తే వారి స్పౌజ్‌లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఆర్డీవో కిషన్, అధికారులు బ్రహ్మారావు, శ్రీకళ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో డీఆర్డీవో దత్తారావు, అడిషనల్ డీఆర్డీవో రామకృష్ణ, గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులున్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు

జరిమానా వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

చెన్నూర్, మార్చి 27: చెన్నూర్ పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో మున్సిపాలిటీ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. పరిశుభ్రత పాటించని సితార గ్రాండ్ హోటల్, హయాన్ బార్ రెస్టారెంట్ల యజమానులకు రూ 5,000 చొప్పున జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు.

గున్నికుంట చెరువు సర్వే

బెల్లంపల్లి, మార్చి 27 : మండలంలోని చాకెపల్లిలో గున్నికుంట చెరువును గురువారం ఇరిగేషన్ అధికారులు సర్వే చేశారు. చెరువును కొంతమంది స్థానికులు కబ్జా చేసిన వ్యవహారంపై ఇరిగేషన్ అధికారులు స్పందించారు. కబ్జా అయిన చెరువును పరిశీలించి తమకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు స్థానిక మాజీ ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఇరిగేషన్ ఏఈలు ప్రణీత్, సునీత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో చెరువు ఎఫ్‌టీఎల్ వరకు సర్వే జరిపి హద్దులు నిర్ణయించారు. కబ్జాకు గురైన చెరువు శిఖం భూమిని కాపాడుతామని అధికారులు ముదిరాజ్ కులస్తులకు హామీ ఇచ్చారు.

అధిక రుసుము వసూలు చేయవద్దు

మందమర్రి రూరల్, మార్చి27: పట్టణంలోని మీసేవ వివిధ సర్టిఫికెట్ల కోసం అధిక రుసుము వసూలు చేయవద్దని తహసీల్దార్ సతీశ్ కుమార్ సూచించారు. తహసీల్ కార్యాలయంలో మీ సేవ యజమానులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ గణపతి, మీ సేవ యజమానులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందించాలి

లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సీసీసీ నస్పూర్, మార్చి 27 : నస్పూర్ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు అందజేయాలని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందజేయాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంచిర్యాల లేబర్ ఆఫీసర్‌కు గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం, అధ్యక్షుడు కొయ్యల వెంకటి, ప్రధాన కార్యదర్శి కోంద్ర లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అందే చంద్రయ్యతో కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీలో 130 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులు, 105మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. వీరికి నాలుగేళ్లుగా పీఎఫ్, ఈఎస్‌ఐ బకాయిలు చెల్లించడంలేదన్నారు. 130 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులకు 3 నెలలుగా వేతనాలు అందించడం లేదని, 86 మంది కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలు, 19 మంది కార్మికులకు 18నెలలుగా జీతం చెల్లించడంలేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించలేదంటే వచ్చే నెల 2 నుంచి సమ్మె చేస్తామని తెలిపారు. ఇక్కడ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఇష్టారాజ్యంగా ఇసుక లారీల పార్కింగ్

జాతీయ రహదారికి ఇరువైపులా నిలిపిన లారీలు

కోటపల్లి, మార్చి 26 : కోటపల్లి మండలంలోని కొల్లూరు, బోరంపల్లి ఇసుక క్వారీలకు వచ్చే లారీలు జాతీయ రహదారి నం.63 పైనే నిలిపివేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక క్వారీల నిర్వాహకులు లారీలకు పార్కింగ్ స్థలం కేటాయించకపోవడంతో లారీల యజమనులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కోటపల్లి తహసీల్దార్ రాఘవేంద్రరావు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్ అక్కడికి చేరుకొని ఇసుక క్వారీలను పరిశీలించి క్వారీ నిర్వాహకులకు లారీలను ఇష్టమొచ్చినట్లు పార్కింగ్ చేయవద్దని సూచించారు. రోడ్డు ఒకవైపు పార్కింగ్ చేయాలన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ఆసిఫాబాద్ టౌన్, మార్చి 27: హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలకు సంబంధించి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు హైదరాబాద్ వరకు వస్తున్నాయన్నారు. వాటిని తిరిగి జిల్లాలకు సంబంధించి పంపిస్తున్నామని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసిఫాబాద్‌లోని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతం, ప్రజావాణి విభాగం పర్యవేక్షకులు సునీల్, సమంత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

అధికారులతో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 27: జాతీయ గ్రామీణ హామీ పథకం కింద జిల్లాలో చేపట్టిన సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేసి ఎంబీ. రికార్డులు సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, డీఆర్డీవో దత్తారావు, పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రభాకర్ లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇంకా 4 రోజులు మిగిలి ఉన్నందున ఈజీఎస్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ

క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఏపీఎంవో ఉద్దవ్, ఏటీడీవో ఖమర్

కౌటాల, మార్చి 27 : మండలంలోని 17 గిరిజన పాఠశాలలకు స్పోర్ట్స్, కుర్చీలు, రిజిష్టర్లతోపాటు ఇతర సామగ్రిని గురువారం మొగడ్‌ధగడ్ ఆశ్రమ పాఠశాలలో ఏపీఎంవో ఉద్దవ్, ఏటీడీవో ఖమర్ హుస్సేన్ అందించారు. ప్రతి విద్యార్థిని చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం అశోక్ కుమార్, ఎస్సీఆర్పీ మడావి పోచాని, 17 పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెల్ నెట్‌వర్క్ సేవలు ప్రారంభించాలి

తిర్యాణి, మార్చి 27: మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ సంస్థలు నిర్మించిన సెల్ టవర్లను ప్రారంభించి నెట్‌వర్క్ సదుపాయాన్ని కల్పించాలని పంగిడిమాధర మాజీ సర్పంచ్,ఈటీసీ చైర్మన్ తుంరం గోపాల్ కోరారు. మంగి, మాణిక్యాపూర్, పంగిడి మాధర, మందగూడా, తదితర గ్రామాల్లో బీఎస్‌ఎన్‌ఎల్, జియో టవర్లు నిర్మించినప్పటికీ నిరుపయోగంగా మారాయన్నారు. వివిధ రకాల పింఛన్‌దారులు, ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోజు వారీగా అంగన్‌వాడీలు సైతం తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను కొనసాగించలేకపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సెల్ టవర్లను అందుబాటులోకి తీసుకువచ్చి నెటవర్క్ సేవలు ప్రారంభించాలని కోరారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

తిర్యాణి,మార్చి 27: మండలంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆదిలాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను కలిసి గురువారం వినతిపత్రం అందజేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మారుమూల గ్రామాలకు రోడ్డు, మౌలిక సదుపాయాల కల్పించాలని, అరటిపల్లి స్టేజీ సమీపంలో సమ్మక్క, సారక్క గద్దెల వద్ద అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నట్లు తెలిపారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

సిర్పూర్(యూ), మార్చి 27: గ్రామీణ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఎస్‌ఐ రామకృష్ణ సూచించారు. గురువారం మండలంలోని వాడిగూడలో యువకులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనక సుదర్శన్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులున్నారు.

పిల్లలను ప్రతి రోజూ బడికి పంపాలి

కౌటాల, మార్చి 27 : విద్యార్థులు ప్రతి రోజూ బడికి వచ్చేలా చూడాలని ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. గురువారం మండలంలోని ఎంపీపీఎస్ తలోడి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. అనంతరం 32 మంది విద్యార్థులకు గాను 15 మంది విద్యార్థులు హాజరు కావడంతో ఉపాధ్యాయులను మందలించారు. గైర్హాజరవుతున్న విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రతి పిల్లలు బడికి వచ్చేలా చూడాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం మాదాను లూర్దు రాజు, ఉపాధ్యాయులున్నారు.

ప్రైవేట్ దవాఖానలపై చర్యలు తీసుకోవాలి

కాగజ్‌నగర్, మార్చి 27: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రైవేట్ దవాఖానలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కాగజ్‌గర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు ఫిర్యాదు చేశారు. పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రైవేట్ దవాఖానల్లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని, దవాఖానల్లో సంబంధిత అధికారులు తనిఖీలు చేయడం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల పట్టణంలో పలు దవాఖానల్లో గర్భిణులు, ఇటీవల యువకుడు వైద్యం వికటించి మృతి చెందిన ఘటనలు జరుగుతున్నాయని, దవాఖానలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టికానంద్, కార్యదర్శి కార్తిక్, తదితరులు ఉన్నారు.

నజ్రుల్‌నగర్‌లో ఆర్ఎస్పీ ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్, మార్చి 27: కాగజ్‌నగర్ మండలంలోని నజ్రుల్‌నగర్ గ్రామ పంచాయతీలోని విలేజ్ నంబర్-1లో బెంగాలీలు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ గురువారం పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నియోజకవర్గం కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, నాయకులు రాజ్‌కుమార్, రాజు, రాజేశ్, రినమిద, తదితరులున్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాపర్తి రవీందర్

ఆసిఫాబాద్ టౌన్, మార్చి 27: ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది రాపర్తి రవీందర్ ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి పీసీ జైన్, సహాయ ఎన్నికల అధికారి నికోడే రవీందర్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. బోనగిరి సతీశ్‌బాబుపై 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చంద్రకుమార్, ప్రధానకార్యదర్శి ఎం చరణ్, సంయుక్త కార్యదర్శి ఎల్ నగేశ్, కోశాధికారి ఎం రామకృష్ణ, గ్రంథాలయం కార్యదర్శి కుమ్రం లాల్ షా, మహిళ ప్రతినిధి ఆర్. గాయత్రి, మధురిమ క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి కే కిశోర్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

డీఏలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సరికాదు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి అన్నారు. గురువారం ఉద్యమ పితామహుడు అప్పొరి వెంకటస్వామి నివాళులర్పించి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉద్యోగులకు వాయిదా పడిన నాలుగు డీఏలను జూలై 2023 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని ఉద్యోగులు అడగవద్దని అవి కావాలంటే నెలనెలా జీతాలు ఇవ్వలేమని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి ఉషాన్న మాట్లాడుతూ ఇవ్వాల్సిన వేతనాలు బకాయిలకు నిధులు డబ్బులు లేవనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోయం హిందూరావు, కోశాధికారి రమేశ్, కార్యదర్శి హేమంత్ షిండే, రాజు, కమలాకర్ రెడ్డి, సుభాష్, మహిపాల్, నవీన్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మంచిర్యాల అర్బన్, మార్చి 27: నస్పూర్ మున్సిపాలిటీ మూడవ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోతర్ల మల్లేశ్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆయనను మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు పరామర్శించారు. వారి వెంట మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, తదితరులు ఉన్నారు.